శ్రీ అనురూపా ఫిలిమ్స్
పల్నాటి యుద్ధము

తారాగణం

శ్రీ ఎన్. టి. రామారావు — బ్రహ్మనాయుడు	శ్రీమతి పద్మశ్రీ భానుమతి — నాగమ్మ
,, గుమ్మడి — నలగామరాజు	,, అంజలీదేవి — ఐతాంబ
,, కాంతారావు — అలరాజు	,, జమున — మాంచాల
,, రాజనాల — నరసింహరాజు	,, హేమలత — విద్యాలదేవి
,, హరనాథ్ — బాలచంద్ర	,, ఛాయాదేవి — రేఖాంబ
,, ముక్కామల — కొమ్మరాజు	కుమారి వాసంతి — పేరిందేవి
,, మిక్కిలినేని — కన్నమనాయుడు	,, విజయలక్ష్మి — సుబ్బాయి
,, బాలయ్య — మలిదేవ	
,, ప్రభాకరరెడ్డి — కన్నమదాస్	
,, త్యాగరాజ్ — వీరభద్ర	
కీ. శే. కె. వి. ఎస్. శర్మ — గోపమంత్రి	

నేపథ్య గాయకులు :

శ్రీ ఘంటసాల, పి. బి. శ్రీనివాస్, మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు, బాలమురళీకృష్ణ, బి. గోపాలం, సుశీల, జానకి, స్వర్ణలత, కుమారి వసంత.

నిర్మాతలు :

టి. హనుమంతరావు, వై. లక్ష్మయ్య చౌదరి, డి. సూర్యనారాయణ.

స్క్రీన్‌ప్లే & డైరెక్షన్ : జి. రామినీడు

పల్నాటి యుద్ధము

* కథా సంగ్రహం *



పల్నాడుకు రాజధాని గురజాల. పల్నాటి ముఖ్యమంత్రి బ్రహ్మన్న భార్య ఐతాంబ. లేక లేక వారికి కుమార్డు కలుగుతాడు. ఆసంతోష సమయములో ప్రజలకు బంగారపు నాణెములు పంచెను. నలగామ మహారాజు, అతని తమ్ముడు నరశింహా, మారుతల్లి విద్యాలదేవి, సర్వ సేనాపతి కన్నమనాయుడు, అతని భార్య రేఖాంబ మొదలగువారు చ్చి బ్రహ్మన్న కుమారుడైన బాలచంద్రుని ఆశీర్వదించిరి.

జ్యోతిష్యులు బాలచంద్రుని జాతకమును పరిశీలించి, యాతని వలన పల్నాడు నాశనమయ్యే అవకాశము ఉన్నదని చెప్పిరి. బ్రహ్మన్న కొడుకుని చంపమని గుష్టుల కప్పగించెను. కన్నమనాయుడు పిల్లవాడిని కాపాడి చంద్రమ్మకు యిచ్చి రహస్యముగా పెంచమనెను.

పల్నాడులో వరదలవల్ల అనేకమంది ప్రజలు యిల్లు వాకిలి కోల్పోయిరి. బ్రహ్మన్న వారిని కాపాడి గుళ్లలో, సత్రములలో వసతి సౌకర్యముల నేర్పాటు గావించెను. బ్రహ్మన్నచే పరాభవించ బడిన గోపమంత్రి తన కక్ష తీర్చుకొనుటకు శపథము చేసెను.

చిట్టగమలపాడు గ్రామములో నాగమ్మ అనేధనవంతురాలు గోప మంత్రి ప్రోద్బలముతో నలగామరాజు వద్ద నుండి 3 రోజుల వరకు రాజ్యాధికారమును స్వీకరించి నలగామ మనస్సు మారుస్తుంది. అందుచేత బ్రహ్మనాయుడు తన పదవిని వదులుకుంటాడు.

మలిదేవుని తల్లి విద్యాలదేవి నలగాముని మండలించి భాగము చేర్పాటు చేయమంటుంది. నలగామరాజు ఒప్పుకొని మలిదేవునికి మాచర్ల యిచ్చి వేసెను. బ్రహ్మన్న, కొమ్మరాజు, విద్యాలదేవి, మరికొందరు మాచర్ల చేర్తారు.

కొమ్మరాజు పుత్రుడు అలరాజుకు, నలగామరాజు కుమార్తె పేరిందేవినిచ్చి వివాహము చేయుటకు నాగమ్మ ఏర్పాటు చేసెను. గురజాలలో పెండ్లి వైభవంగా జరుగుతుంది పెండ్లి సందర్భములో నాగమ్మ కోడి పందెములను ఏర్పాటు చేసింది. కోడి పందెములలో బ్రహ్మన్న, మలిదేవరాజు ఓడిపోతారు. వారు ఏడు సంవత్సరములు అరణ్య వాసానికి పోతారు. శ్రీశైలరాజు సహాయంతో బ్రహ్మన్న వీరమాదపి నిర్మాణము చేస్తారు. కన్నమనాయుడు బాలచంద్రుని తీసుకొని వస్తాడు. బ్రహ్మన్న బాలచంద్రుని చంపటానికి నిర్ణయం చేసుకొనెను. కాని స్తంబ, కన్నమనాయుడు చంపవద్దని వారించెను.



కన్నమనాయుడు కూతురు మాంచాలతో బాలచంద్రునకు వివాహము చేసెను. ఆసందర్భమున సబ్బాయి అనే నర్తకి నాట్యము చేసెను. బాలచంద్రుడు తన భార్య ముఖము చూడకుండ సబ్బాయి యింటికి చేరెను.

అరణ్యవాసము ముగిసిన పిమ్మట మలిదేవరాజు అలరాజును, నలగామువద్దకు రాయబారిగా పంపెను. కాని నరసింహరాజు నాగమ్మ ప్రోద్భలముతో అలరాజుకు విషము నిచ్చి చంపెను. అలరాజు భార్య పేరిందేవి తన భర్తతో సహగమనము చేసెను.

అలరాజుయొక్క చావు మలిదేవరాజు, బ్రహ్మనాదులకు ఉద్రేకము కల్గించెను. మలిదేవరాజు యుద్ధానికి సిద్ధమయ్యెను. రెండు సేనలు కారంపూడిలో తలపడెను.



బ్రహ్మనాయుని కుమారుడు బాలచంద్రుడు కూడ యుద్ధానికి బయలుదేరాడు. బాలచంద్రుని యుద్ధానికి రాకుండా చూడవలసిందని బ్రహ్మనాయుడు భార్యను ఆదేశించి మరీ వెళ్ళాడు. బాల చంద్రుని యుద్ధ విముఖుని చేయటానికి ఆమె శతధా ప్రయత్నించింది. కాని ప్రయోజనం లేకపోయింది. చివరి అస్త్రంగా భార్య అనుమతి తీసుకొని వెళ్ళమని చెప్పింది. బాలచంద్రుడు సరేనని భార్య మాంచాలవద్దకు వెళ్ళాడు.

వివాహమైనప్పటి నుంచి బాలచంద్రుడు తన భార్య మొంగమే ఎరుగడు. ఇప్పుడు ఆమెనుచూచి ఆ సౌందర్యానికి ఎంతో ముగ్ధుడయ్యాడు. తాను వచ్చిన పనే మరచి ప్రణయ పారవశ్యంలో పడిపోయి తాను యుద్ధానికి వెళ్ళననెను. కాని మాంచాల తన కర్తవ్యాన్ని మరచిపోక బాలచంద్రుని ప్రోత్సహించి యుద్ధానికి పంపెను.

నాగమ్మ యిద్దరు దూతలను బ్రహ్మన్న వద్దకు పంపెను. ఆ ప్రయత్నాన్ని బాలచంద్రుడు చెడగొట్టెను. బ్రహ్మన్న యుద్ధానికి తయారయ్యెను.

కారంపూడి యుద్ధములో బ్రహ్మన్న, నాగమ్మ, నలగామరాజు, కన్నమనాయుడు మిగిలిరి. బ్రహ్మన్న రాజ్యమును యితరుల కప్పగించి గుత్తికొండ బిలములో తపస్సుకై వెళ్ళిపోతాడు.

శుభం

పాటలు - పద్యాలు



పాట 1

పాడినవారు : బి. గోపాలం

రచన : పులుపుల శివయ్య

శాతవాహన తెలుగు - చక్రవర్తుల శౌర్య
మిదె బ్రాహ్మ్యమిదె
క్షాత్రం మన్న గర్జాఘోష
పులకలే ఎత్తించెరా పలనాట
పౌరుషమ్మె పొంగరా....

బుద్ధ నాగార్జునుడి బోధ
ముద్రాజ్యోతి వరమహా
యానమ్మై వసుమత్రి ప్రవహించె
హెచ్చు తగ్గులు సమసెరా పలనాట
విజ్ఞానప్రభ వెల్గెరా....

వర్ణ ధర్మాలన్న ఉక్కు చట్రము పగిలి
మాల కన్నమదాసు మనసైన సుతుడుగా
వీరవైష్ణవ మిచ్చెరా, పలనాట
బ్రహ్మన్న కలిగీతిలో....

మగువ నాగమ్మతో మాయాయుద్ధం
వచ్చె, మగువ మాంచాలతా మగని
రణమున కంపె, వీరవనితలు పుట్టిరీ
పలనాటశౌర్య ముగ్గులు పెట్టిరి

బాలచంద్రుని కత్తి పదును
మెరపులు మెరసి, తెరలిల
కారెంపూడి ధర్మ రణరంగాన
వీరరక్తము చిందెరా పలనాట....
నాగులేరై పారెరా....

బాలచంద్రుని కదన కౌశ
లము కథలలో, శ్రీనాథకవి
రాజు చంద్రవంకకు జెప్ప
యద గరిగి ప్రవహించెరా పలనాట,
ఎత్తిపోతలు చూకెరా...

ఒక సుముహూర్తాన ఉప్పొంగి
శరశౌర్య స్వాతంత్ర్య శంఖము - సింహ
నాదము చేయు మేదువై కదిలిందిరా
పలనాడు ముందుండి పోరిందిరా....

ఆనాటి పౌరుషాలానాటి విక్రమాల్ -
ఆనాటి సంస్కృతుల్
ఈనాటి వైభవాలీ నాటికి, చరితలో
విరచించె బంగారుతో
వెనుక తరములవారి పీఠ చరి,తుల సిరులు
నారోపి దాగంపు

నీర్పాటి పెంచరా - విరసి సుఖ-
ముఖు పండురా, పలనాడు
వెలతని మాగాణిరా....



పాట 2 రచన : కీ॥ శే॥
మల్లాది రామకృష్ణశాస్త్రి
పాడినవారు : స్వర్ణలత,
వసంత, బృందం

వెలుగొచ్చెనే, లేత వెలుగొచ్చెనే
కలవారి లోగిలికి కళవచ్చెనే. పండు...
తెలిజేజె సిగపూవు దిగివచ్చెనే....

మమ్మేలు రాయుడు మాచెర్ల చెన్నుడూ
తా మెచ్చి వరమిచ్చె దయజూసెనే
ఇల్లాలి కలలన్ని - నిజమాయెనే, మా
ఇలు నిండిన. బాలుడు ఉద్భవించెనే....



కన్న తండ్రి మాలిమి
నీకై జారుకు సదుసు
కన్నతల్లి లాలన వెనుకంజలేని
జయము.
వెనుదీయని ఘన విజయము:
నిన్నుమించు వీరులు లేరన్న
పేరుమోసి

మా పలనాటి గగనానికి కలకాలం చంద్రుడవై
వర్ధిల్లవోయి, బాలచంద్ర, వర్ధిల్లవోయి....
ఈ సీమలో బాలలే నాటికీ
నీ పాటి వీరులు కావాలి.. పరువు తేవాలి..
బిరుదు రావాలి...

జాను తెనుగూ మోగు వీరగీతాలకూ
నీ పేరె పల్లవి కావాలి....

పద్యం 3 పాడినవారు : పి. భానుమతి
రచన : సదాశివబ్రహ్మం

నా గ మ్మ

పలనాడీతని తాతదా? ప్రజలనీ బ్రహ్మన్న సృష్టించెనా?
కలనైనన్ పలనాడు సంకరము నే గానీను, ఘోరాటలీ
స్థలికిన్ దోలేద వర్ణసంకరుల నా సామర్థ్యమే పారగన్
కులధర్మంబులు కూలద్రోయుట మహాఘోరంబు
పైరింతునే

పద్యం 4 పాడినవారు : ఘంటసాల
బ్రాహ్మన్న రచన : జాషువ

అంటరానితనంపు టడుసులో దిగబడ్డ -
కడజాతులకు ముక్తి కలుగజేసి
ప్రజలరక్తము ద్రావు రణపిశాచంబుల -
దశదిశాంతములకు తరిమివేసి

పసివారలగు మిమ్ము పరిపాలకుల జేసి -
కులమత ద్వేషాలు కూలద్రోసి
సకల మానవులకు శాంతిప్రదంబైన -
విశ్వశాంతి జ్యోతి వెలుగజేసి
పావనంబగు మానవత్వము సృజించి -
ధర్మమును ప్రతిష్ఠించు నుద్యమము నాది
దానికపకృతిజేయు శాత్రవుల నడుమ -
రాజభక్తి శంకించు రాజ్యమందు
మంత్రిగా నుండజాలను, మానవేంద్రా!

పాట 5 పాడినవారు : పి. భానుమతి
రచన : కీ॥ శే॥ మల్లాది రామకృష్ణశాస్త్రి

జయశంభో శివశంకరా - జగదీశా స్వయంభో ప్రభో
గిరిజానాథ - నీపాదదాసులే - హరిణీశ లోకేశులూ
నిరతమ్ము మహాశక్తితో - నిను సేవించి నిలిచేరయా

ఈ వర్ణాశ్రమాచారసాధనా -
మతకోపాల తాపాలకూ
బలిగాక విరాజిల్లగా-
మా పల్నాడు కాపాడుమా



పాట 6 రచన : ఆరుద్ర.
పాడినవారు: పి.బి. శ్రీనివాస్
ఎస్. జానకి

తీయని తొలిరేయి - ఇది తిరిగిరాని రేయి
వేయి వేయి జన్మలకు - వెలిగె వెన్నెల రేయి

మగ : లేత లేత మురిపాలే - పూలపాన్పు పరిచేను
ఆడ : కానరాని ఓడిమూలే - కొంగులాగి నిలిపేను
మగ : రాగమాలిక పూలదోలిక -
ఊహలన్ని ఊగెనే ॥తీ॥
ఆడ : తెలియరాని కురులందు - తేనెమనసు కులికెను
మగ : కలలుకన్న సరసాలు - కనులముందు నిలిచెను



ఆడ : ప్రియుని కౌగిలి విరుల
పందిరి
కన్నెవలపు పూచేను ....॥తీ॥
నింగినుంచి నెలరాజు తొంగి
తొంగి చూసేను
నీటుకాడు రతిరాజు పూలకోల
వేసెను
చిలిపిజాబిలి చిలుక సాహిణి
...నలకలిపి నవ్వేను.... ॥తీ॥

పాట 7 పాడినవారు : పి. సుశీ

రచన : కొసరాజు

రమ్మంటే రావేమిరా నా రాజా ।రతిరాజా। ॥ర॥
కిలకిల చిరునవ్వు....చిలికింపవేలరా ॥ర॥
కమ్మని నీ మోవి, కందిపోయినదేర -
చెలియలు ఏసేమి జేసిరో కసిదీర
ఉదయచంద్రుని ఠీవి ఒలకబోసెదవార -
మనసార, తమిదీర, చేరదీసి, కోర్కె దీర్చవేలరా ॥ర॥
నిన్నరాతిరి కలలో నీ సోయగముచూచి -
నిదురబట్టక గడియా యుగము జేసిరతివార
వట్టిమాటలు కావు ఒట్టువేయుదురార - సుకుమార
రణధీర, ఏలుకోర జాగుసేయనేలరా ॥ర॥

పాట 8 పాడినవారు : పి. సుశీల, ఎస్. జానకి

రచన : దాశరథి

మాంచాల

సాకి : ఒక మేఘం వచ్చింది, నా చంద్రుని దాచినది,
గాయపడిన నాహృదయం కన్నీరై కరిగినది....
పల్లవి: వెలుగే కరువాయె - నిదురే రాదాయె
అనుపల్లవి: బ్రతుకేమొ కొన్నాళ్లదే - వయసంత
మూన్నాళ్లదే

పేరిందేవి : కోడిపందాలతో కాపురము కూలె - ఏడేండ్ల
ఎడబాటు నా పాలుబడెనే
జవరాలి మురిపాలు నోచుకోలేదే - అడవి
గాచిన వెన్నెలాయె నా బ్రతుకు

పల్లవి : క్షణమే యుగమాయె - మనసే బరువాయె

అనుపల్లవి: చెలికాడు రాడాయెనే - కలలన్ని కథలాయెనే

మాంచాల: వరిముళ్ళవలె నాపై సిరిమల్లెలు - సెగలాయె
పొగలాయె శ్రీగంధము
రావోయి నా రాజ ఓ వీరతేజ, కన్నీట చేసేను
నీ పాదపూజ.... ॥వెలుగు॥

పాట 9 పాడినవారు : మాధవపెద్ది సత్యం
రచన : జాషువ

అలరాజు

వచ్చితి రాయబారినయి - బ్రహ్మన్న యానతిమీద అలపుం
డిచ్చు రగుల్తురో. ఉతము-చేకూర భాగముతోడ. మీరుపై

పెచ్చు వసూలు జేసుకొని-
వెచ్చమొనర్చిన సుంకమిత్తురో
కచ్చకు కాలుదువ్వి యని
గావలెనందురో తెల్పి చెప్పుడీ॥



పాట 10 రచన : జాషువ
పాడినవారు : మాధవపెద్ది
సత్యం, పి. భానుమతి

అలరాజు - నాగమ్మ

అలరాజు : అలుకమై బ్రహ్మనాయుడు ఖడ్గమున్ దూయ.
సప్తసముద్రముల్ జలదరించు

నాగమ్మ : చండాలురంగూడి చాపకూడు భుజించు.
చవటకెల్లదురునో సాగరములు

అలరాజు : అలుక రేగిన సింహమగు బాలచంద్రుండు.
అరులపాళ్ళిల బంతులాడగలడు



నాగమ్మ : పెలదిసవ్వాని వలపు
టుచ్చులబడ్డ, విటకాద
హోదండి వీరుడగునె?

అలరాజు : పోరాడి పురిటి బెబ్బులి
జున్ను గొనితెచ్చు,
కన్నమదాసు అమరభీకరుడు
సుమ్ము

నాగమ్మ : కడజాతి వానితో కయ్యమా, శివశివా!,
చెప్పంగ నీకెట్లు సిగ్గులేదు?

అలరాజు : ముక్కంటి కంటి నిప్పున దూకవెవవని,
కొమ్మన్న పగవారి దుమ్ము సేయు

నాగమ్మ : కొమ్మన్న గుడిమీది తిమ్మన్నయగు,
వట్టి కుంః ప్రవేశింప లంకగాదు

అలరాజు : ఆడదానవు నీకెట్టులర్ధమగును,
యుద్ధగాంగేయులైన మాన్యులచరిత్ర-

నాగమ్మ : అపరశాంభవియైన నాగాంబవద్ద,
తగదు పొగడంగ మాచర్ల మగతనంబు....

పద్యం 11 పాడినవారు : మాధవపెద్ది సత్యం
రచన : జాషువ

అ ల రా జు

మగువల్ సిగ్గిల కత్తిబట్టి యెటులో, మంత్రిత్వమార్జించి, దే
వగురుడంతటివాని కొమ్మనను, మా బ్రహ్మన్నలన్ దిట్టితే
పొగరుంబట్టి, కుతంత్రముల్ సలిపి, నిప్పుల్ చల్లి పల్నాటికిం
తగచాట్లు గల్పించిన నీ శిరము, వ్రియ్యల్ చేయ దుశ్చారిణీ!

పద్యం 12 రచన : జాషువ
పాడినవారు : పిఠాపురం నాగేశ్వరరావు

భ ట్టు

వచ్చితి దూతగా నిటకు, బ్రహ్మన్న బంప వినుండు, వారు వా
క్రుచ్చిన రాయబారమును, కోపము పేయక, అల్లానాడు మా

కిచ్చిన భాగమున్ మరలనిచ్చి, నృశింహుశిరంబు కాన్కగా
నిచ్చిన సంధి ఖాయమనిరి, యీయక రమ్మనిరాజిలోనికిన్..

పద్యం 13 — పాడినవారు : పి. భానుమతి

రచన : బసవలింగదేవర

నాగమ్మ

భీతి జనింపవారి నిటు పెద్దలజేసి నుతింపనేల వి
ఖ్యాతిగలట్టి రాజులకు కయ్యము ఘటించు గెల్పుడీ
మూతికి మీసమున్న మమ్ము మోహరమందున నాగమాంబ
ముం
చేతికి మీసమున్నదని చెపుమా తప్పదు సంగరంబికన్ ...

పద్యం 14 — పాడినవారు : పి సుశీల

రచన : జాషువ

పేరిందేవి

బుగ్గియైనది నాధు ముత్తైదుతనంబు
నల్లపూసలసౌరు నాశమయ్యె
గంగలో గలసె నా గాజు
మట్టెలశోభ
ఆశలన్నియు నడుగంటిపోయె
నా కొంప గూల్చిన నరసింహుని
శిరంబు
ఖండించు వీరుడొక్కడు వీర
పలనాటి సీమలోపల జన్మమెత్తడా
జాలిగుండెలు గల్గు శౌర్యధనుడు



అమ్మహావీరు శపథంబు నాలకించి,
స్వర్గమున కేగుదాన నా స్వామితోడ
నగ్నిగుండాన దూకెద నన్నలార, మానధనులార,
పలనాటి మాన్యులార!

పద్యం 15 — పాడినవారు : బాలమురళీకృష్ణ

రచన : జాషువ

బాలచంద్ర

పడద్రైతున్ నరసింహరాజు శిరమున్ పల్నాటి వీరత్వ మే



ర్పడగా కొమ్మన పాదపద్మములపై
బ్రహ్మాదులదైన, బా
లుడు కాడీతడు కాలుడౌననుచు
వేల్పుల్ మెచ్చ నైతమ్మ పు
త్రిక, మీ యిర్వురకాత్మశాంతి
గలిగింతున్ నమ్మవే, సోదరీ..

పద్యం: 16 రచన : జాషువ
పాడినవారు : ఘంటసాల

బ్రాహ్మన్న

పుట్టింపగలవు నిష్పుకల కుప్పలమంట
దరిలేని జలధి మధ్యంబునందు
కల్పింపగలవు మేఘములేని పిడుగులు
అవధిలేనట్టి బ్రహ్మాండమందు
సృష్టింపగలవు దాక్షిణ్య పుణ్యగుణంబు
కోడెబెబ్బులి మునికోరలందు
శాంతి నింపారు పచ్చని కాపురాలలో
నెత్తురి మడుగులు నింపగలవు
తల్లి పిల్లల నడుమ వంతంబులేని ఘోరతర
విరోధము రగుల్కొల్పగలవు
శాంతి హింసల పోరిప్డు సంభవించె,
దేని గెల్పింతువో నీవు దివ్యచరిత
ఏమిచేతువో నీ చిత్త మెవ్వ డెరుగు,
పావనార్ద్ర స్వభావ, శ్రీదేవదేవ!

పద్యం 17 పాడినవారు : పి. సుశీల
రచన : మల్లాది రామకృష్ణశాస్త్రి

మాంచాల

అమ్మా! బంగరుతల్లీ!
నిను నమ్మిన కన్నెల కరుణించే వరదాయని
హేమాబ్జ నాయకి
మోమున కుంకుమతేట తిరిచి



గళమున కల్యాణ దామము వేసి
నీ దీవెన పరిపూర్ణముగా ఫలియిం
చగ యీ జాలమేలా దయా
మయా....

పాట 18 పాడినవారు:
బాలమురళీకృష్ణ
రచన: కీ. శే. మల్లాది
రామకృష్ణశాస్త్రి

బాలచంద్ర

రతిచేతి రాచిల్క రతనాల మొలక –
కలకాలమలరు శీలమువారి ఘనతా

ఆనాడు నీ పాణిగ్రహియించు కరము –
ధరియించు కరవాలమరిభయంకరముగా

తనతార పలనాటి దర్పంబు మెరయ,
వరసింహం. తలగొట్టి. వాగమ్మబట్టి

మనసీమలో శాంతి వెలయింపజేయ –
ఈ జన్మ దేశరక్షణ కంకితమ్ముగా
మగువ నీ చిరునవ్వే మంగళారతిగా –
దీవెన లీయవే దేవీ మాంచాలా...

పాట 19 పాడినవారు: పి. సుశీల,
బాలమురళీకృష్ణ
రచన: కీ. శే. మల్లాది రామకృష్ణశాస్త్రి

మాంచాల: శీలము గలవారి చినవాడా,
చివురింత దయలేని మొనగాడా
నిను నమ్మి కన్నెనిచ్చుకొన్న వారియింటికి
దారి యీనాటికి తెలిసినదా?
చినవాడా, మొనగాడా....

బాలచంద్ర: గండువారి గారాబాల గద్దరి చినదానా,
గారాల చినాదానా
కొమ్మను పలికే కోయిల వనుకొంటి,
వాదమసింగారివే వయ్యారీ

అరుదైన సింగానివె వయ్యారీ,

సిరులేలు కలవారి చినదానా,

చివురంటి మనసున్న చినదానా....

మాంచాల : కొదమ సింగానికోనలో ఓంటరితనమే దీవెనా?

నెలరాయని మనమేకమై ఐదవరాలికి వెన్నెల

సోకని వేదనా? సిరులున్న ఫలమేమి చినవాడా?

బాలచంద్ర : చినదానా,గారాల చినిదానా,

వెనుకటి వెతలు కలలో కథలే

మనమేకమై మనిమేకమైనామే....

మాంచాల : పున్నమిలాగ, నీవు రాగమన్నగా యీ కన్నె

తనము ఆరతులిచ్చేను చినవాడా!

వరసను ఆదమరచేను చినవాడా!

పాట 20 పాడినవారు:

పి. సుశీల

రచన : కీ. శే. మల్లాది

రామకృష్ణశాస్త్రి



మాంచాల

రతిరాజ సుందర రణరంగధీర

కమలబాంధవతేజ కరుణాలవాల

ధర్మము తప్పని బ్రహన్న వరమా -

ఐతాంబ పూజల అపరూప ఫలమా

ఐతాంబ పూజల అపరూప ఫలమా!

మీ అత్తమామల మేలిపుణ్యమ్మా -

నా పెన్నిధానమా, నా భాగ్యరాశి

మాచెర్ల చెన్నుని మహిమ చేదోడు,

మాంచాల తిలకమ్మ నీకు పైదోడు



ఇష్ట కామేశ్వరీ వజ్రకవచమ్ము,-
ఇలవేలుపులే నీకు అంగరక్షకులు
పగవారి శిరములే కందుకమ్ములుగా
గడిదేరి చెండాడు గండరగండ
హరుడెత్తిరాని, అంజవెనుకాడని,
సంగ్రామనిశ్శంక-జగనొబ్బగండ
క్షాత్రమ్మె రూపమ్ముగా తేజరిల్లి,
పరిసంధి ప్రళయమ్ముగా ప్రజ్వరిల్లి
మనగాధ పలనాటి భారతముకాగ
విక్రమించేవులే విజయావతార....

చెలికత్తెలు : జయమహావీర! జయ జయ మహావీర!!

పాట 21 పాడినవారు : ఘంటసాల

బ్రహ్మనాయుడు రచన : జాషువ

గర్వశత్రువుకాని కరిణింపుడన్నచో
నెనరాని వాని మన్నింపవలయు
పసిపాపవలె భయంపడి యుద్ధరంగాన
వేళ్లు చీకినవానిని విడువవలయు
పుట్టలెక్కిన భీరువులమీద కసిబూని పెనగరాదు,
అలుగులు విసరరాదు
స్త్రీ బాల వృద్ధుల చెరబటగారాదు -
చిరుగాయమేనియు చేయరాదు!!
బ్రహ్మనాయని కదనధర్మములు తప్పి -
సంచరించినవాని మస్తమును దరిగి
కోటసత్తికి కొప్పులో గ్రుచ్చగలను -
మాధవార్చన రతులార, యోధులార!!

పద్యం 22 పాడినది: మాధవపెద్ది సత్యం

నరసింహరాజు రచన : జాషువ

నా తలగొట్టి తెత్తునని నల్వురిలో శపథంబు చేయు వి
ఖ్యాత పరాక్రమస్థిరుడవా, మిడిమేలవు కుఱ్ఱకుంక, ర
మ్మేతలగూలునో తెలియు నీ నరసింహుడ బారుడీ పెకున్
నీ తల గ్రుచ్చి పంపెదను నీ ప్రియురాలికి పాపిటంటికిన్

పద్యం 23 పాడినవారు : పి. భానుమతి

యుద్ధరంగమున - నాగమ్మ రచన : జాషువ

కులగోత్రంబులు మంటగల్పితివి, సంకోచంబు
లేకుండ, మా
లలతో యెంగిలికూడు తింటివి, మతాలన్ దొడ్డదౌ,
దైవములన్
వెలిగావించి, మహానుభావుడనుచున్, పెక్కండ్రు
విద్యావిహీ
నులు కీర్తింపగ విఱ్ఱవీగెదవు, నిన్నున్,
నీదువంశము, ము
క్కలు గావించిన పాపమంబునే, యభాగ్యా,
బ్రహ్మనాయాధమా।

పద్యం 24 పాడినవారు : ఘంటసాల

బ్రహ్మన్న రచన : జాషువ

ఆరయనాడు పెద్దపులివై నలగాముని యింటజేరి, మా
కూరిమి గంగలో గలిపి, గోతులు త్రవ్వుచు పండువంటి సం
సారములందు ఆరని విషానల
మున్ దరికొల్పు నిన్ను సం
హారము చేసినం గలుష మబ్బును
పొమ్ము దురంత పాపినీ।



పద్యం 25

పాడినవారు : ఘంటసాల

రచన : జాషువ

బాలచంద్రుడు

కూతురి పుస్తెదెంచితివి కొండలు పిండిగ గొట్టజాలు, వి
ఖ్యాత పరాక్రమ సిద్ధనకు అల్లునకున్ విషమిచ్చి చంపి, దు
ర్నీతులపుట్టయై, వగలు నేర్చిన, మాయలనాయురాలికిన్
జేతులుమోడ్చి పెక్కురణసింహుల గాంచిన పల్లనాటికిన్
ఘాతుక మాచరించు కులఘాతుక, నీ తలగొట్టి కోటలో
పాతెదరా నృసింహా, ఘనపాతక
కాముల దాపురించెరా....


సాంకేతికనిపుణులు

కథ	.... శ్రీ సదాశివబ్రహ్మం	డ్యాన్సు	.... శ్రీ వెంపటి సత్యం
మాటలు	.... సదాశివబ్రహ్మం మరియు కొడాలి గోపాలరావు	ఆర్టు	.... గోఖలే
		ఎడిటింగ్	.... గోపాల్
పద్యాలు	.... జాషువా, బసవలింగదేవర, సదాశివబ్రహ్మం	ఫొటోగ్రఫీ	.... సి. నాగేశ్వరరావు
		మేకప్	.... పీతాంబరం, పోతురాజు, భాదెయ్య, పీర్రాజు, కుమార్.
పాటలు	.... శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి, దాశరథి, సముద్రాల, ఆరుద్ర, కొసరాజు, పులుపుల శివయ్య.	అసోసియేట్ డైరెక్టర్సు	.... పి. మాణిక్యాలరావు, డి. దశరథరామిరెడ్డి.
సంగీతం	.... ఎస్. రాజేశ్వరరావు		

డిస్ట్రిబ్యూటర్సు :

ఆంధ్రా, సీడెడ్ : పూర్ణా పిక్చర్సు, సికింద్రాబాదు : ఉషా ఫిలిమ్సు,

మైసూర్ : వాణీ ఫిల్ము డిస్ట్రిబ్యూటర్సు, ఒరిస్సా : శ్రీ వాణీ పిక్చర్సు.


శ్రీ అనురూపా ఫిలిమ్స్
పల్నాటి యుద్ధము
రామినీడు
నిర్మాతలు
టి.హనుమంతరావు
వై.లక్ష్మయ్యచౌదరి
డి.సూర్యనారాయణ
పూర్ణా రిలీజ్